

Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

గురువారం 18 సెప్టెంబర్ 2025 చిత్తూరు సంపుటి: 01 - సంచిక : 104 పేజీలు : 08 వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

# ప్రైవేటీకరణే మా విధానం

- 2021 బడ్జెట్‌లో మొట్టమొదట అనుమతించాం
- ప్రభుత్వ రంగం ప్రభుత్వం చేతిలో ఉండకూడదు
- జిసిసి సమ్మిట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్
- పారిశ్రామికవేత్తలకు అందుబాటులో ఉంటాం : చంద్రబాబు

**విశాఖపట్నం, సూర్యవాస్తవం**

'దేశంలో మొట్టమొదటసారిగా కొన్ని రంగాలను ప్రైవేటీకరణ చేసేందుకు 2021 బడ్జెట్‌లో అనుమతి ఇచ్చాం. తద్వారా మా విధానం ప్రైవేటీకరణ అని చెప్పగలిగాం' అని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. భారత పరిశ్రమల సమాఖ్య (సిఐఐ) ఆధ్వర్యాన గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ (జిసిసి) సమ్మిట్ బుధవారం విశాఖలోని రుషికొండ రాడిసన్ బ్లూ హోటల్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా నిర్మలా సీతారామన్ హాజరై మాట్లాడారు. కొన్ని ప్రభుత్వ రంగ సంస్థలు, పరిశ్రమలు ప్రభుత్వం చేతుల్లో ఉండకూడదని బిజెపి ప్రభుత్వం విధానం తీసుకుందని తెలిపారు. నేషనల్ సెక్యూరిటీ (జాతీయ భద్రతా) రీత్యా స్ట్రాటజిక్ సెక్టార్ మాత్రం ప్రభుత్వ గుప్పెట్లో ఉంచుకోవాలని అనుకున్నామ న్నారు. దేశంలో మొట్ట మొదటసారిగా 1991లో పివి.నరసింహారావు ఆర్థిక సంస్కరణలను ప్రారంభించగా 2014లో ఆ సంస్కరణలను బిజెపి ప్రభుత్వం వేగవంతం చేసిందని చెప్పారు. అమరావతి కేంద్రంగా క్వాంటమ్ వ్యాలీ, విశాఖ జిల్లా ఆనందపురం మండలం తర్లువాడలో వందల ఎకరాల్లో గూగుల్ కంపెనీల రాకతో పారిశ్రామిక ప్రగతికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో ప్రైవేటీకరణ విధానం వల్లే స్టార్టప్ కంపెనీలు పలు రాష్ట్రాల్లో పెరిగాయన్నారు. రాష్ట్ర విభజన తర్వాత 2047 నాటికి వికసిత్ భారత్ దిశగా ఏపి సాగుతుందన్నారు. విశాఖ కేంద్రంగా జిసిసి ఆర్థిక ప్రగతికి, మానవాభివృద్ధికి దోహదపడుతుందన్నారు.

పారిశ్రామికవేత్తలకు రాష్ట్రప్రభుత్వం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రధాని మోడీ నేతృత్వంలో భారత్ బలమైన ఆర్థిక వ్యవస్థగా ఉందని, 2028 నాటికే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ కూడా 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంగా విజన్



రూపొందించామని చెప్పారు. వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్ నినాదంతో కుటుంబంలో ఒకరిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దటంతో పాటు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను, ఆలోచనలను ప్రోత్సహిస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న సుదీర్ఘ తీర ప్రాంతంతో పాటు పోర్టు ఆధారిత పరిశ్రమల ద్వారా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తామని చెప్పారు. వచ్చే ఏడాది ఆగస్టు నుంచి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అమరావతి నగరాన్ని గ్రీన్ ఫీల్డ్ నగరంగా నిర్మిస్తున్నామని, విజయవాడ-గుంటూరులను అనుసంధానిస్తున్నట్టు తెలిపారు. వచ్చే నెలలో విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటవుతుందని తెలిపారు. టెక్నాలజీ పరంగా దేశంలోనే తొలి క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. సంజీవని ప్రాజెక్టు ద్వారా బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి డిజిటల్ హెల్త్ రికార్డులను తయారు చేస్తున్నట్టు వివరించారు.

## జిఎస్‌టి సంస్కరణలతో వికసిత్ భారత్‌కు పునాదులు

దేశంలో అన్ని వర్గాల ప్రజలపై ప్రభావం చూపేది జిఎస్‌టి మాత్రమేనని, అందుకే ప్రజలపై భారం తగ్గించేలా, అందరికి ఆమోదయోగ్యమైన సంస్కరణలను చేపట్టామని కేంద్ర ఆర్థిక శాఖమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. మధురవాడలోని వి.కన్వెన్షన్స్‌లో నిర్వహించిన జిఎస్‌టి అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ జిఎస్‌టిపై గత, ప్రస్తుత స్లాబ్‌లు, ఏయే వస్తువులపై ఎంతెంత పన్ను తగ్గింపు, పన్ను నుంచి పూర్తిగా మినహాయింపు పొందిన వస్తువులు తదితర అంశాలపై సమగ్రంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్ మాట్లాడుతూ.. ప్రజల అవసరాలకు అనుగుణంగా, ఆర్థికంగా ప్రజలకు, ప్రభుత్వానికి మేలు జరిగేలా జిఎస్‌టి సంస్కరణలు ఉన్నాయన్నారు.



## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు
# రారండి..!

**తిరుమల, సూర్య వాస్తవం**

రాష్ట్ర ముఖ్యమంత్రికి టిటిడి ఛైర్మన్, ఈవో శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం పలికారు,ఈ నెల 24వ తేదీ నుండి ప్రారంభం కానున్న తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, బోర్డు సభ్యురాలు జానకి దేవి, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. బుధవారం ఉదయం వెలగపూడిలోని క్యాంప్ కార్యాలయంలోవారు ముఖ్యమంత్రిని కలసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా టిటిడి ఛైర్మన్, ఈవో, అదనపు ఈవో ముఖ్యమంత్రికి తీర్థ ప్రసాదాలను అందించారు. తరువాత వేద పండితులు వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం బ్రహ్మోత్సవాల సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను ఛైర్మన్, ఈవో ముఖ్యమంత్రికి వివరించారు.

# నేటి నుంచి అసెంబ్లీ




**అమరావతి , సూర్యవాస్తవం**

వర్షాకాల అసెంబ్లీ సమావేశాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 9 గంటలకు శాసనసభ, ఉదయం 10 గంటలకు శాసనమండలి సమావేశాలు ప్రశ్నోత్తరాలతో ప్రారంభం కానున్నాయి. వైసిపి ఎంఎల్‌ఏలు కూడా ఈ సారి శాసనసభకు హాజరుకావాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. తొలిరోజు సభకు హాజరై వాకౌట్ చేయాలని వారు భావిస్తున్నట్లు తెలిసింది. ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభకు హాజరవుతారా, లేదా అన్న విషయమై స్పష్టత రాలేదు. అసెంబ్లీ జరిగే మిగిలిన రోజుల్లో వారు ఎటువంటి వ్యూహాన్ని అనుసరించనున్నారన్న అంశమూ చర్చనీయాంశంగా మారింది. మరోవైపుఅభివృద్ధిని చెప్పుకునేందుకు, గత ప్రభుత్వ తప్పులను

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## పెట్టుబడిదారులకు సహకరించేందుకు
# కార్మిక చట్టాల సవరణ

**- ఏపి-యుకె బిజినెస్ ఫోరం రోడ్‌షోలో మంత్రి లోకేష్**



**అమరావతి, సూర్యవాస్తవం:** రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చే పెట్టుబడిదారులకు సహకరించేందుకు తాము వంద రోజుల ప్రణాళికను అమలు చేస్తున్నా మని విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. లండన్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్, పాల్‌మాల్ కన్వెన్షన్ వేదికగా రాష్ట్ర ప్రభుత్వం-యుకె బిజినెస్ ఫోరం నిర్వహించిన రోడ్‌షోల్ మంత్రి లోకేష్ పాల్గొన్నారు. టెక్ మహీంద్ర యూరప్ బిజినెస్ హెడ్ హర్షుల్ అస్సానీ సంధానకర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో లోకేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కార్మిక సంస్కరణలు, ల్యాండ్ కన్వర్షన్, నాలా ట్యాక్స్ వంటివి సవరించాలని కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ సూచించగా, తాము 45 రోజుల్లోనే వాటిని పూర్తిచేశామని తెలిపారు. పరిశ్రమల స్థాపనలో ప్రతిబంధకంగా ఉన్న కొన్ని నిబంధనలను సవరిస్తున్నామన్నారు. ఐదుగురు ప్రఖ్యాత పారిశ్రామికవేత్తలతో సలహామండలిని ఏర్పాటు చేశామని చెప్పారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను మాటల్లో కాకుండా చేతల్లో చూపుతున్నామని తెలిపారు. గత 15 నెలల్లో రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు

- మిగతా 2లో..

# స్వేచ్ఛే జీవన విధానం

- దానికోసం ప్రాణత్యాగాలకైనా సిద్ధపడే జాతి తెలంగాణ
- రైతాంగ సాయుధ పోరాటం సువర్ణాక్షర లిఖితం
- రాచరికానికి గోరీకట్టిన రోజు
- ప్రజాపాలనను ప్రజలతోనే పంచుకుంటున్నాం
- తప్పుల్ని సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నాం
- తెలంగాణ రైజింగ్- 2047 లక్ష్యం
- ప్రజాపాలన దినోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, సూర్యవాస్తవం**

ప్రపంచ ఉద్యమాల్లోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిదని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి చెప్పారు. 'స్వేచ్ఛ' తెలంగాణ ప్రజల జీవన విధానమనీ, ఆ స్వేచ్ఛా సాధన కోసం ప్రాణ త్యాగాలకు సైతం వెనుకాడని జాతి మనదని అన్నారు. అణచివేత, పెత్తందారీతనం, నియంతృత్వం, బానిసత్వ సంకెళ్లను బద్ధలు కొట్టి స్వేచ్ఛకు ఊపిరి పోయడానికి ఊపిరి వదిలిన వందలాది మంది అమరులకు ఘన నివాళి అర్పిస్తున్నామని చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్ సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తొలుత గన్‌పార్కులోని తెలంగాణ అమరవీరుల స్థూపానికి సీఎం రేవంత్‌రెడ్డి నివాళి అర్పించారు. అనంతరం పబ్లిక్‌గార్డెన్‌లో జరిగిన సభలో సాయుధ బలగాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17 రాచరికానికి గోరీ కట్టి, తెలంగాణ ప్రజాస్వామ్య చరిత్రకు శ్రీకారం చుట్టిన శుభదినమన్నారు. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనదని చెప్పారు. నిజాం నియంతృత్వంపై సామాన్యుడు సాయుధ పోరాటంతో సాధించుకున్న విజయం వల్లే ఇప్పుడు మనం ప్రజాస్వామ్యాన్ని అనుభవిస్తున్నామని వివరించారు. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో మొదలైన స్వరాష్ట్ర ప్రస్థానం తిరిగి మళ్లీ నియంతృత్వ నిర్బంధంలోకి జారి పోయిన తీరు గడచిన పదేండ్లలో చూశామన్నారు.
ఆనాటి సాయుధ పోరాట స్ఫూర్తితోనే నిన్నటి నియంతృత్వ పాలనను ఓడించి, ప్రజా

- మిగతా 2లో..

# స్వేచ్ఛే జీవన విధానం

(మొదటిపేజీ తరువాయి)

పాలనను తెచ్చుకున్నామన్నారు. అందుకే డిసెంబర్ 7, 2023 కూడా భవిష్యత్ తరాలకు గుర్తుండి పోతుందని చెప్పారు.

**ప్రజా ఆకాంక్షల మేరకే పాలన**

అహంకారపు ఆలోచనలు, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి తమ పాలనలో తావు లేదని సీఎం స్పష్టం చేశారు. కష్టమైనా, నష్టమైనా ప్రజలతో పంచుకుంటున్నామనీ, ప్రజల ఆకాంక్షలు, వారి ఆలోచననే ప్రమాణికంగా నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. తప్పులుంటే సరిదిద్దుకుని పేదల ముఖంలో ఆనందమే లక్ష్యంగా సంక్షేమ చరిత్రను తిరగరాస్తూ ముందుకెళ్తున్నామని స్పష్టం చేశారు. ఏడు దశాబ్ధాలుగా తెలంగాణ ఆశిస్తోన్న స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వమే తమ ప్రభుత్వ ప్రధాన అజెండా అని నొక్కి చెప్పారు. అభివద్ధిలోనే కాదు.. స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం విషయంలో కూడా తెలంగాణ దేశానికి రోల్ మోడల్‌గా ఉంటుందన్నారు.

**విద్య వజ్రాయుధం**

విద్యే మన విజయానికి వజ్రాయుధం అనీ, ఆ లక్ష్యంతోనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ళు, స్పోర్ట్స్, స్కిల్ యూనివర్సిటీలు వంటి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామన్నారు. విద్యపై పెట్టే ఖర్చును భవిష్యత్తు తెలంగాణకు పెట్టుబడిగా భావిస్తున్నామని తెలిపారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి వంటి తెలంగాణ వీర వనితలు పోరాటంలో ముందుడి నాయకత్వ పటిమను చాటారనీ, వారి స్ఫూర్తితో తెలంగాణలోని కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు. మహిళలతో ఏర్పాటు చేసిన మార్టులు, పెట్రోల్ బంకులు లాభాల్లో నడుస్తున్నాయన్నారు. హరిత విప్లవం నుంచి ఉచిత విద్యుత్ వరకు, రుణమాఫీ నుంచి రైతు భరోసా వరకు రైతుల కోసం రూపొందించిన సంక్షేమ పథకాలు ఎప్పటికప్పుడు కొత్త చరిత్రను సృష్టిస్తున్నాయన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయలేని విధంగా తెలంగాణలో 25.35 లక్షల మంది రైతులకు రూ.20,616 కోట్ల రుణలను మాఫీ చేశామన్నారు.

ఇందిరమ్మ రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో వేసి పెట్టుబడికి భరోసా ఇచ్చామని గుర్తుచేశారు. సన్నాలకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నామనీ, రైతుల నుంచి చివరి గింజవరకు ధాన్యాన్ని కొన్నామని తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్ కోసం 29 లక్షల వ్యవసాయ మోటార్లకుగానూ రూ.16,691 కోట్ల సబ్సిడీని చెల్లిస్తున్నామని చెప్పారు. ఈ ఏడాది 280 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందని వివరించారు. తాము అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే వివాదాలకు ఆస్కారం లేకుండా సుమారు 60 వేల ఉద్యోగాల భర్తీ చేశామన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు సహా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రస్తావించారు. 2027 డిసెంబర్ 9 నాటికి ఎస్ఎల్‌బీసీ పూర్తిచేస్తామని చెప్పారు. 2035 నాటికి తెలంగాణ ఒక ట్రిలియన్ డాలర్ ఎకానమీగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**మోడీకి సీఎం రేవంత్ జన్మదిన శుభాకాంక్షలు**

ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఎక్స్ వేదికగా సీఎం ట్వీట్ చేశారు. మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షుతో దేవుడు ఆశీర్వదించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# పెట్టుబడిదారులకు సహకరించేందుకు కార్మిక చట్టాల సవరణ

(మొదటిపేజీ తరువాయి)

ఆకర్షించగలిగామని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమర్థ నాయకత్వం వల్లే ఇది సాధ్యమైందని చెప్పారు. రాష్ట్రాభివృద్ధి సాధించడానికి మూడు ప్రధాన కారణాలు ఉన్నాయని చెప్పారు. సుస్థిరమైన నాయకత్వం, స్పీడ్ ఆఫ్ డూయింగ్, ఉత్సాహవంతంగా పనిచేసే కొత్తతరం యువ నాయకత్వం ఉందన్నారు. రాష్ట్రానికి పెద్దయెత్తున పెట్టుబడులను తెచ్చి, యువతకు ఉద్యోగాలు కల్పించడమే తమ ప్రధాన ధ్యేయమని తెలిపారు. దక్షిణాసియాలో తొలి 158 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతికి రాబోతోందన్నారు. ముంబయి కంటే రెట్టింపు సామర్థ్యంతో 1.5 గిగావాట్ల డేటా సెంటర్స్ విశాఖకు రాబోతున్నాయని తెలిపారు.

# ప్రధాని మోడీ జన్మదిన వేడుకల్లో రక్తదాన శిబిరం



**పెళ్లకూరు, సూర్య వాస్తవం సెప్టెంబర్ 17:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని తిరుపతి జిల్లా పెళ్లకూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించి, దేశ ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు. అలాగే మోదీ 11 ఏళ్ల పాలనలో భారతదేశానికి ప్రపంచ వేదికలపై ప్రత్యేక గౌరవం లభించిందని తెలిపారు. కార్యక్రమంలో పెళ్లకూరు మండల బీజేపీ అధ్యక్షులు కలిచేటి నరసింహులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నేటి నుంచి అసెంబ్లీ

(మొదటిపేజీ తరువాయి)

ఎత్తిచూపేందుకు, ప్రతిపక్ష పార్టీలను ఎదుర్కొనేందుకు అధికార కూటమి పార్టీలైన టిడిపి, జనసేన, బిజెపి సిద్ధమవుతున్నాయి. సూపర్ సిక్స్‌లో నెరవేర్చిన తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, మెగా డిఎస్సి వంటి అంశాలను ప్రస్తావించే అవకాశం ఉంది.వైద్య కళాశాలల ప్రైవేటీకరణ, రైతుల ఎదుర్కొంటున్న యూరియా ఇబ్బందులు, ఉల్లి, టమోట పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం అంశాలను వైసిపి మండలిలో లేవనెత్తే అవకాశం ఉంది. అదేవిధంగా కరేడు భూ సేకరణ అంశాన్ని కూడా వైసిపప్రస్తావించనుంది. రాజధాని అమరావతిలో రెండో దశ భూ సమీకరణతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే భూసమీకరణ వంటి అంశాలను ప్రస్తావించనుంది. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ సంక్షేమాలతో పాటు వికలాంగ పింఛన్ల కోతలపై లేవనెత్తనుంది. ఈ సమావేశాల్లో ఐదు బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఎపి వ్యవసాయ భూమి (వ్యవసాయేతర ప్రయోజనాలకు మార్పు)-2006 చట్టం(నాన్ అగ్రికల్చర్ అసెస్‌మెంట్ యాక్ట్-నాలా) రద్దుకు బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. అదేవిధంగా సిఆర్‌డిఎ మినహా స్థానిక సంస్థల పరిధిలో ఈ ఏడాది ఆగస్టు 31 నాటికి అనధికారికంగా నిర్మించిన భవనాలను క్రమబద్ధీకరించేందుకు అవసరమైన డ్రాఫ్ట్ ఆర్డినెన్స్ గానీ బిల్లును గానీ ప్రవేశపెట్టే అవకాశం ఉంది.

ఈ నెల 22 నుంచి దేవి శరన్నవ రాత్రులు, 24 నుంచి తిరుమల బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఆ రెండు చోట్లతో పాటు అసెంబ్లీకి భద్రతా కల్పించేందుకు పోలీస్ సిబ్బంది కొరత ఉంది.దీంతో అసెంబ్లీ సమావేశాలు మూడు నుంచి ఐదు రోజుల వరకే పరిమితమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఎన్ని రోజులు నిర్వహించాలి, ఏయే అంశాలపై చర్చించాలనే అంశాలు బిజినెస్ అడ్వజరీ కమిట (బిఎసి)లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. సమావేశాల నిర్వహణపై శాసనమండలి చైర్మన్ కె మోషేన్‌రాజు, శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గురువారం అసెంబ్లీలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, డిజిపి హరీష్‌కుమార్ గుప్తా, గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠితో కలిసి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. బిఎసి తరువాత మధ్యాహ్నం 3 గంటలకు మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో అసెంబ్లీలో ప్రవేశపెట్టే బిల్లులకు ఆమోదం తెలిపే అవకాశం ఉంది. ఇదే సమయంలో వైసిపి ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తాడేపల్లిలోని తన నివాసంలో సమావేశం కానున్నారు. ఈ సమావేశంలో సమకాలీన రాజకీయ అంశాలు, ప్రజాసమస్యలు తదితర అంశాలపై చర్చిస్తారని ఆ పార్టీ గురువారం ఒక ప్రకటన ద్వారా వెల్లడించింది. టిడిపి ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు వెంకటపాలెంలోని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి అసెంబ్లీకి రానున్నారు. పసుపు రంగు దుస్తులు, సైకిల్ గుర్తు కలిగిన కండువాలు ధరించి అక్కడికి ఉదయం 8గంటలకు చేరుకోవాలని ఆ పార్టీ ఆదేశించింది.

## గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో స్వస్త్ నారి స్వసస్త్ పరివార్






**గోరంట్ల, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 17:** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో బుధవారం డాక్టర్ అల్తాఫ్ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వస్త్ నారి, స్వసస్త్ పరివార్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాలకు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, హ్యాండ్ క్రాఫ్ట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, జనసేన మండల కన్వీనర్ సంతోష్ కుమార్, మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి, మాజీ సర్పంచ్ నరేష్ కుమార్ ,ఉత్తమ రెడ్డి, డాక్టర్ వినోద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ అత్తాబ్ మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో స్వస్త్ నారి, స్వస్త్ పరివార్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాల వల్ల మహిళలు సంపూర్ణ ఆరోగ్యంగా ఎలా ఉండాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే ఈ కార్యక్రమాల్లో మహిళలకు ప్రాధాన్యత కలిగించి సమావేశలకు హాజరయ్యేలా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అయితే ఆ లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో మహిళలే లేకపోవడం ఏంటని ఆమె ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో గిరిధర్ గౌడ్, షేక్ అజ్మతుల్లా, వాల్మీకి సోమశేఖర్, పసుపులేటి శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దేవాంగం శ్రీనివాసులు, ఎస్ సి ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమా శంకర్, నాగమణి, గుంటి పల్లి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర డీజీపీని కలిసిన శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ



**పుట్టపర్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 17:** శ్రీ సత్య సాయి జిల్లా నూతన ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ బుధవారం విజయవాడలోని డీజీపీ కార్యాలయంలో రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్,ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అంద జేశారు.

## దొంగతనం కేసులో ఒకరికి 18 నెలల జైలు శిక్ష

### - ఏపీపీలు, దర్యాప్తు అధికారి, కోర్టు కానిస్టేబుళ్లను అభినందించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్

**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 17:** శిక్ష పడిన ముద్దాయి వివరాలు : కర్ణాటక రాష్ట్రం చోళగుడ్డ కాలనీ, హొళ్లకేరి రోడ్డు, చిత్రదుర్గ టౌన్ కు చెందిన మంజప్ప గారి సోమశేఖర్ అలియాస్ ఇడ్లీ సోము 14-01-2024 వ తేదీన కళ్యాణదుర్గం పట్టణం శంకరప్ప తోటలోని ఓ ఇంట్లో ఇతను 8 తులాల బంగారు ఆభరణాలు చోరీ చేశాడు. అప్పటి సి.ఐ హరినాథ్ దీనిపై కేసు నమోదు చేసి ఇతనిని అరెస్టు చేశారు. ఆతర్వాత ఈ చోరీతో సంబంధమున్న ఇతని భార్యను ప్రస్తుత సి.ఐ యువరాజు అరెస్టు చేశారు. 18 నెలల జైలు శిక్ష తీర్పు వెలువరింపు : సదరు దొంగతనంకు సంబంధించి దర్యాప్తు పూర్తీ చేసి కోర్టులో చార్జి షీటు వేశారు. సమగ్రంగా విచారించిన తర్వాత కళ్యాణదుర్గం జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు మెజిస్ట్రేట్ శ్రీ భాను గారు ఇడ్లీ సోముకు 18 నెలల జైలు శిక్ష విధిస్తూ బుధవారం నాడు తీర్పు వెలువరించారు. ముద్దాయి భార్యపై నేరం రుజువు కాకపోవడంతో ఆమెకు ఎలాంటి శిక్షపడలేదు.

**ఎస్పీ అభినందన** ఈ కేసు ను ఏ .పి.పి లు రామకృష్ణయ్య, రెహానా రసూల్ లు ప్రాసిక్యూషన్ తరపున వాదించారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరచి, ఇడ్లీసోము శిక్ష పడేందుకు తమ వంతు కృషి చేసిన సి.ఐ యువరాజు, అప్పటి సి.ఐ హరినాథ్ లను మరియు కోర్టు కానిస్టేబుల్ విజయ్ కుమార్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి



**పత్తికొండ టౌన్, సూర్య వాస్తవం సెప్టెంబర్ 17:** పత్తికొండ మండలం పుచ్చకాయల మాడ గ్రామం పి హెచ్ సి నందు గురువారం ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలు ఉన్న సందర్భంగా పత్తికొండ పుచ్చకాయల మాడ పి హెచ్ సి మెడికల్ అధికారులకు సిఐటియు మండల కార్యదర్శి యం రవిచంద్ర, ఆశా వర్కర్స్ యూనియన్ కార్యదర్శి పావని, ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి యం. రవిచంద్ర ఆశ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి పావని మాట్లాడుతూ ఈనెల 23న కర్నూలు నందు కేకే భవన్ లో జరిగే ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ప్రభుత్వం ముందు ఉంచిన ఆశల డిమాండ్లను పరిష్కరించాలని జిల్లా మహాసభల్లో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు పిలుపుమేరకు రాబోయే రోజుల్లో ఆశాల డిమాండ్లు తీరేంతవరకు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ పుచ్చకాయల మాడ ఆశా వర్కర్లు స్వాతి, వెంకటేశ్వరమ్మ, అనిత, రాధా, సునీత, హుస్సేన్ బి, గౌరీ, ముని లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యానికి వరం



**రాప్తాడు - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 17:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ పథకం మహిళా లోకానికి గొప్ప వరమని ఐసీడీఎస్ పీడీ మల్లెపోగు నాగమణి అన్నారు. రాప్తాడు పి. హెచ్.సీలో పై పథకాన్ని ఆమె బుధవారం ప్రారంభించి మాట్లాడారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 2వ తేదీ వరకు మహిళల కోసం ప్రత్యేకంగా అమలు చేస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. స్త్రీ సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఇల్లు, ఊరు, దేశం బాగుంటందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి మహిళ వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ అనంతపురం రూరల్ సీడీపీఓ ఉమాశంకరమ్మ, ఐసీడీఎస్ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్(ఈఓ) ఖాజీ రఫీమున్నీసా, సూపర్ వైజర్లు హేమలత, నాగరత్న, పీ. హెచ్.సీ డాక్టర్ శివకృష్ణ, సర్పంచ్ తిరుపాలు, మండల కన్వీనర్ కొండన్న, అధ్యక్షుడు శ్రీనివాసులు, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## గుత్తిలో రైతులకు పంటల సంరక్షణపై అవగాహన



**గుత్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 17:** గుత్తి మండలం,కరడికొండ గ్రామంలో వాతావరణ సాను కూల వ్యవసాయ పథకం లో భాగంగా వ్యవసాయ పరిశో ధన స్థానం,అనంతపురం వా రి ఆధ్వర్యం రైతులతో సమా వేశం జరిగింది.ఈ కార్యక్ర మంలో ఆచార్య ఎన్.జి.రం గా వ్యవసాయ విశ్వవిద్యాల యం పరిధిలో వున్న వ్యవ సాయ పరిశోధనా స్థానం,అ నంతపురం ప్రధాన శాస్త్రవే త్త మరియు అధిపతి,డా.ఎ మ్.విజయ్ శంకర్ బాబు మ రియు శాస్త్రవేత్తలు డా.కె.ల క్ష్మణ్,డా.ఐ.భాస్కర్ రావు, డా.కే.సి.నటరాజ్ పాల్గొన్నా రు.ఈ సమావేశంలో గుత్తి డివిజన్ వ్యవసాయ సహా య సంచాలకులు,వెంకటరా ములు,వారి సిబ్బంది మరి యు సోమశేఖర్ అరుణ రై తులు పాల్గొన్నారు.డా.విజ య శంకర్ మాట్లాడుతూ క రిడికొండ గ్రామంలో ఎర్పా టు చేసిన వ్యవసాయ పని ముట్ల అద్దె కేంద్రంలో ఉన్న పనిముట్లను రైతులు సమ ర్థవంతం వినియో గించుకో వాలని కోరారు.రైతులు అడి గిన ప్రశ్నలకు శాస్త్రవేత్తలు పలు సూచనలు ఇచ్చారు. వెంకటరాములు మాట్లాడు తూ రైతులకు పంట బీమా చేసుకోవాలని కోరారు.వర్షా ధారంగా సాగుచేస్తున్న వేరు శనగ,కంది,ఆముదం మరి యు సజ్జ పంటను అంతర పంటగా సాగుచేస్తున్న రైతు ల పొలాలనుపరిశీలించారు. వర్షాధారంగా సాగుచేస్తు న్న వేరుశనగ,కంది,ఆముదం, సజ్జ,అవరాలు వంటి పంట ల సాగులో పంటల సంరక్షణ కు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు మెళుకువలను సూచించారు.

## తైక్వాండోలో కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**పామిడి -సూర్య వాస్తవం,సెప్టెంబర్ 17:** మండల పరిధిలోని కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు చదువుతున్న విద్యార్థులు ఈనెల 12 నుంచి 14 వరకు హైదరాబాద్ నగరం జిఎంసి బాలయోగి ఇండోర్ స్టేడియం నందు నిర్వహించిన "1స్ట్" ఏషియన్ ఓపెన్ ఇంటర్నేషనల్ తైక్వాండో ఛాంపియన్షిప్ నందు పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి పలు పతకాలు సాధించారు. 18 కేజీల విభాగంలో తలారి సత్య బ్రూస్ లీ గోల్డ్ మెడల్, 21 కేజీల విభాగంలో హెచ్. నవనీత్ బ్రాంజ్ మెడల్, 25 కేజీల విభాగంలో తిరుపతి అభిరామ్ బ్రాంజ్ మెడల్, 24 కేజీల విభాగంలో నేనావత్ కీర్తి వన్నె శ్రీ బ్రాంజ్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ అనురాధ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు, చదువుతోపాటు గేమ్స్, స్పోర్ట్స్ ముఖ్యమని అవి విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు.తైక్వాండో క్రీడలో ప్రతిభ కనబరిచిన చిన్నారులను కరస్పాండెంట్ అనురాధ రెడ్డి, ఇంచార్జ్ శశికళ, పీఈటి రమణ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## గజేంద్రారెడ్డి తండ్రి మృతికి నివాళులు



**లక్కిరెడ్డిపల్లి, సెప్టెంబర్ 17 సూర్య వాస్తవం:** మండలంలోని దిన్నెపాడు గ్రామ వైఎస్ఆర్ సిపి నాయకుడు గజేంద్రా రెడ్డి తండ్రి శివప్రతాప్ రెడ్డి (65) అనారోగ్యంతో బుధవారం సాయంత్రం మృతి చెందారు.సమాచారం తెలుసుకున్న మాజీ ఎంఎల్ఏ లు గడికోట శ్రీకాంత్ రెడ్డి, గడికోట మోహన్ రెడ్డి, ఆర్ రమేష్ కుమార్ రెడ్డి లు పర్వతరెడ్డిగారిపల్లెలో శివ ప్రతాప్ రెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఆయన మృతిపట్ల సంతాపం తెలిపి, గజేంద్రా రెడ్డిని,వారి కుటుంభ సభ్యులను పరామర్శించారు. నివాళులు అర్పించిన వారిలో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డెయ్యా,వైస్ ఎంపిపి సమరసింహా రెడ్డిసుబ్బరాయుడు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి , వైయస్సార్సీపీ నాయకులు ప్రసాద్ రెడ్డి,లక్ష్మీనారాయణ రెడ్డి, సర్పంచ్ లు వెంకటనారాయణ రెడ్డి, పటాన్ వలీ, జనార్ధన రెడ్డి, ఉప సర్పంచ్ రఫీ,ఎంపిటీసీలు జగన్ మోహన్ రెడ్డి, వైయస్సార్సీపి స్టేట్ యూత్ వింగ్ కార్యదర్శి వినయ్ కుమార్ రెడ్డి, నివాళులర్పించారు.వీరితో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు బాబ్ జాబ్, జాకీర్, నాగేంద్ర బాబు, సుబ్బరాజు, ఎంపి వెంకట్రామా రాజు, నాగరాజు, వెంకటేష్, చాన్ వలి, జయరామ, పి గంగిరెడ్డి, పెద్ద పిరయ్య, ఓబులేసు, బాబు, ఆంజనేయులు, వాసు, తదితరులు నివాళులర్పించారు.

## విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



**లక్కిరెడ్డిపల్లి, సెప్టెంబర్ 17 సూర్య వాస్తవం:** విద్యార్థులు మాదక ద్రవ్యా లకు దూరంగా ఉండాలని లక్కిరెడ్డిపల్లి సిఐ కొండారెడ్డి మరియు ఎస్సై రవీంద్ర లు పేర్కొన్నారు. బుధవారం స్థానిక శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదకద్రవ్యాలు నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ కొండారెడ్డి మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తుపదార్థాల పట్ల విద్యార్థుల అప్రమత్తంగా ఉండాలని వాటి జోలికి వెళ్లి నిండు నూరేళ్ల జీవితాన్ని నాశనం చేసుకోవద్దని తెలిపారు. సైబర్ నేరాలు పట్ల ప్రతి ఒక్కరు మెలకువలు పాటించాలని అనవసరమైన వెబ్సైట్లను ఓపెన్ చేయరాదని,ఎవరికి ఓటిపి లనుచెప్పరాదని, ఆర్థిక నేరాల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. అనంతరం ఎస్సై రవీంద్ర మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనం నడపరాదని త్రిబుల్ రైడింగ్ చేయరాదని ప్రతి ఒక్కరూ లైసెన్సును తప్పనిసరిగా పొందాలని తెలిపారు. చిన్నపాటి మెలకువలు పాటిస్తే జీవితమంతా సుఖంగా ఉండవచ్చునని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ రామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ మంచి పద్ధతుల్లో ముందుకు వెళ్తూ మత్తు పదార్థాలకు ఇతర వ్యసనాలకు లోను కాకుండా చదువు పైన దృష్టి సారించాలని తెలిపారు ఇప్పుడు కష్టపడితే జీవితమంతా సుఖపడవచ్చు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖతోపాటు కళాశాల అధ్యాపకులు సహదేవరెడ్డి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కృష్ణారెడ్డి మరియు అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నార.

# రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

### - జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ





**అనంతపురం కలెక్టరేట్ - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 17 :** రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. బుధవారం సాయంత్రం అనంతపురం నగరంలోని జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి పిజిఆర్ఎస్, ఏపీ సేవ పోర్టల్ మీ సేవ, మ్యుటేషన్లు, హౌస్ సైట్ అప్లికేషన్లు, రీసర్వే, భూ సేకరణ, సివిల్ సప్లయిస్, రెవెన్యూ అంశాలపై ఆర్డీఓలు, తహసీల్దార్లు, సర్వే ఎడి, సిఎస్డిటిలు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ పరిధిలో ఆయా ప్రాజెక్ట్ లకు సంబంధించిన భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఏపీ సేవా, మీసేవా సేవలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. రీ సర్వే అంశాలపై దృష్టి సారించి వేగవంతంగా చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ ఏ.మలోల, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, సర్వే ఏడి రూప్లనాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ఎదుట యువకుడి ఆత్మహత్యాయత్నం

- ఒంటిపై డీజిల్ పోసుకున్న వైనం
- అడ్డుకున్న పోలీసులు, స్థానికులు
- ఆత్మహత్యాయత్నం చేసిన నరేష్‌పై కేసు నమోదు





**గోరంట్ల, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 17:** గోరంట్ల పోలీస్ స్టేషన్ లో తన పై నమోదైన ఒక కేసు విషయంలో విచారణ చేయాలని పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి విచక్షణారహితంగా కొట్టి తీవ్ర స్థాయిలో దుర్భాషలాడారని అందుకు మనస్థాపకంగా పోలీస్ స్టేషన్ ఎదుట డీజిల్ పోసుకొని ఆత్మ హత్యాయత్నానికి పాల్పడినట్లు నరేష్ అనే యువకుడు తెలిపాడు. అయితే సకాలంలో స్థానికులు మరియు పోలీసులు ఆ సంఘటన అడ్డుకొని రక్షించడంతో ప్రాణాపాయం తప్పింది. ఈ సంఘటనపై స్థానిక సిఐ బోయ శేఖర్ పాత్రికేయులతో స్థానిక పోలీస్ స్టేషన్లో మాట్లాడుతూ మహేష్ మరియు నరేష్ అనే వ్యక్తులపై 2014లో గోరంట్ల పోలీస్ స్టేషన్లో రౌడీ షీటర్లుగా నమోదు అయిందని తెలిపారు. అయితే ఇందులోని నరేష్ పై ఇటీవల ఈ ఏడాది జూన్ లో మరో రెండు కేసులు నమోదు కావడం జరిగిందని వాటితో పాటు పోలీస్ స్టేషన్ ఎదుట ఆత్మ హత్యాయత్నానికి పాల్పడిన సంఘటనపై మరో కేసు నమోదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అయితే మహేష్, నరేష్ అనే వ్యక్తులు గత ఏడాది కాలంగా విచారణ నిమిత్తం ఏ ఒక్క రోజు పోలీస్ స్టేషన్ కి రాకుండా ఇతర ప్రాంతాల్లో ఉండిపోయారని నూతన జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు గోరంట్ల మండలంలోని 20 మంది రౌడీ షీటర్లను విచారణ నిమిత్తం పిలిపిస్తున్నామని అందులో భాగంగానే మహేష్ మరియు నరేష్ లను పిలవడం జరిగినట్లు ఆయన తెలిపారు. అయితే గతంలో మేము ఎలాంటి నేరాలు చేయనప్పటికీ అక్రమ కేసులు బనాయించారని మాపై రౌడీషీట్ ఉన్న సంగతి మాకు తెలియదని నరేష్ తన వాదనను వినిపిస్తున్నాడు.

# ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు





**నాయుడుపేట, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 17:** భారత ప్రధాని నరేంద్ర మోడీకి జన్మదిన వేడుకలను బుధవారం నాయుడుపేట పట్టణంలో స్థానిక బిజెపి నేతలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రధాని మోదీ నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఉంటూ దేశ ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రధాని మోదీ 11 ఏళ్ల పాలనలో ప్రపంచ దేశాల్లో భారతదేశానికి ప్రత్యేక స్థానం లభించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు బొల్లకాయల విజయభాస్కర్, బిజెపి జిల్లా మాజీ కార్యదర్శి ఆశా చెంచు కృష్ణయ్య, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొప్పోలు సుబ్రహ్మణ్యం, బిజెపి నేతలు దువ్వూరు మధుసూదన్ రెడ్డి, హంస పృధ్వి, పట్టుకోట రవి,పుట్టు వీరయ్య,కె. రమణయ్య, చిట్టి పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# త్వరలో ఏఎంసీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

### - నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్





**నాయుడుపేట, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 17:** నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ నూతన నూతన పాలకవర్గం త్వరలో ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు ఎ ఎం సి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ అన్నారు. బుధవారం స్థానిక ఏఎంసీ కార్యాలయంలో నూతన పాలకవర్గ సభ్యులు,ఏఎంసీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం తేదీ ఏర్పాట్లపై చర్చించారు. తమపై నమ్మకం ఉంచి నాయుడుపేట ఏఎంసీ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ లకు ధన్యవాదములు తెలియజేశారు.
త్వరలో ఏఎంసీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార తేదీని వెల్లడిస్తామని నాయుడుపేట ఏఎంసి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ ప్రత్యేక డైరెక్టర్లుగా వ్యవహరిస్తున్న కురుగొండ పిఎసిఎస్ చైర్మన్ దారా అంకయ్య పెళ్లకూరు మండల టిడిపి అధ్యక్షులు సంచి కృష్ణయ్య,గంజి సుధాకర్,వైస్ చైర్మన్ కిలారి గోపీ, డైరెక్టర్లు కాటూరు కోటేశ్వరరావు, కుచిహావాడ పవిత్రా రెడ్డి, తుపాకుల కన్యమ్మ, సి హెచ్ సుజాత,కామిరెడ్డి కేశవ రెడ్డి,సి హెచ్. వేణయ్య,గోను బాబు, రాపూరు కస్తూరమ్మ,పాలూరు భాస్కర్,బైనా సుబ్రహ్మణ్యం రెడ్డి, కొండూరు సోమ్య,గిండి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లను నిర్మించాలి



**పామిడి- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 17:**

పామిడి పట్టణంలోని నెహ్రూ నగర్ లోని చివారున గల నూతన ఈద్గా వెనుక భాగంలో ఉండే సిహెచ్ ఐ చర్చి వీధిలో సిసి రోడ్డును డ్రైనేజీ నిర్మించి వీధి నివాసుల ఇక్కట్లను తీర్చి,ఆరోగ్యాలను కాపాడవలసినదిగా ఆ వీధి నివాసకులు బుధవారం ఎంపీడీవో తేజోష్ణకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నివాసకులు మాట్లాడుతూ వీధి మురికి నీరు తడి పొడి చెత్త చతారంతో దుర్గంధం వెదజల్లుతూ ఉంటుందని, దోమలు ఈగలు కీటకాలు పందులు స్వైర విహారం చేస్తున్నాయని,వాటి వల్ల నిరుపేదలైన కుటుంబాల వీధి నివాసకులు అనారోగ్యాలకు గురి అవుతున్నాయన్నారు. ఇందుకు ఎంపీడీవో తేజష్ణ స్పందించి సీసీ రోడ్డు డ్రైనేజీలు నిర్మిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

## బసినేపల్లితండాలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



గుత్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 17: గుత్తి గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జ యరాం తనయుడు గుత్తి మరి యు పామిడి ఇంచార్జ్ యువనేత గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాలు మేరకు గుత్తి మండలం బసినేప ల్లి తండాలో స్మార్ట్ రేషన్ కార్డుల ను ఇంటింటా తిరిగి పంపిణీ చే యడం జరిగినది.ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు వి బాలపనా యక్ (డీలర్),వి తిరుపాల్ నా యక్,సోమ్లు నాయక్,బాల నాయ క్,వెంకట నాయక్,నాను నాయ క్,బాబు నాయక్,గోవిందు నాయ క్ మరియు పంచాయితీ సెక్రటరీ, అగ్రికల్చర్ అసిస్టెంట్ రామచం ద్ర,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ లో పాల్గొనడం జరిగింది

## రాష్ట్ర స్థాయి పోటీలకు గోరంట్ల కరాటే విద్యార్థులు



గోరంట్ల, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 17: గోరంట్ల గోన్సిరో కరాటే అకాడమీలో మాస్టర్ రాజేష్ కుమార్ దగ్గర శిక్షణ పొందుతున్న తేజ కాలేజ్ విద్యార్థి హర్షద్ బాబా 78 కేజీ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచాడు, అలాగే హేమంత్ కుమార్ వివేకానంద స్కూల్ విద్యార్థి 50 కేజీ విభాగంలో ప్రథమస్థాయి సాధించి అనంత పూర్ ఆర్‌డిటి స్టేడియంలో నిర్వ హించిన 69వ ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 2025-26 లో భాగంగా అనంతపూర్ జిల్లా తరుపున అండర్ 17 కేటగిరీలో స్టేట్ లెవెల్ కాంపిటేషన్స్ కు ఎంపిక చేయబడ్డారని తెలిపారు, త్వరలో జరుగుబోవు అన్ని జిల్లాలు పాల్గొనే పోటీ లలో ఉమ్మడి అనంతపూర్ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించనున్నారనీ వారిని అభినందించారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



పామిడి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 17: పామిడి మండలం పొగురురు గ్రామంలో గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరా పామిడి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజనరితో ఆలోచించి స్మార్ట్ రైస్ కార్డులను ప్రవేశ పెట్టడం జరిగిందని ఇంతకుముందు గవర్నమెంట్ లో ఒకాయన బొమ్మ ఉండేదని ఇప్పుడు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అర్హుల ఫోటో తప్ప ఇంకెవరి ఫోటో కూడా రైస్ కార్డ్ మీద ఉండకూడదని ఒక మంచి సంకల్పంతో ఈ స్మార్ట్ కారులను ప్రవేశ పెట్టడం జరిగిందని ముందుచూపు ఉన్న నాయకుడి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందని మొన్ననే సూపర్ సిక్స్ లో ఇచ్చిన పథకాలన్నిటిని ఇచ్చిన మాట ప్రకారం నెరవేర్చి నారా చంద్రబాబునాయుడు సత్తా ఏంటో మరోసారి నిరూపించారని ఈసందర్భంగా మాజీ మండల కన్వీనర్ ముసల్ రెడ్డి తెలియ జేశారు. ఈకార్యక్రమంలోకూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు





గోరంట్ల, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 17: శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు జిఎం.శేఖర్ ఆదేశాల మేరకు భారత ప్రధాని,విశ్వ గురువు నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బోయ నారాయణ, అసెంబ్లీ కన్వీనర్ మేదర శ్రీనివాసులు, వడల చంద్ర శేఖర్ రెడ్డి, డైరెక్టర్ పూల గంగాధర్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు,కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, మాజీ కన్వీనర్, హస్త కళలు డైరెక్టర్ పులేరు సోమశేఖర్, మాజీ సర్పంచ్ నరేష్, అశ్వర్థ రెడ్డి, పట్టణ కన్వీనర్ కక్కల రఘు నాథ్ రెడ్డి, బీరే వేణు గోపాల్ రాయల్, జయరాం , గిరిధర్ గౌడ్, షేక్ అజ్మతుల్లా,మాజీ ఎంపీపీ నిమ్మల విద్యా ధరణి, చైర్మన్ చందమూరి గోపాల్ రెడ్డి, నబీ రసూల్, దేవాంగం శ్రీనివాసులు, కురుబ మల్లికార్జున, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమా శంకర్, టైలర్ లక్ష్మీ నరసు, బెల్లాల చెరువు చంద్ర, జనసేన మండల అధ్యక్షులు సంతోష్, సురేష్, నరేంద్ర రాయల్, బీజేపీ నాయకులు వెంకట చలం, కల్యాణ్ కుమార్, శంకర, హరీష్, కుర్ర ఆంజనేయులు, అశోక్ నరేష్, రామాంజినమ్మ,లక్ష్మీదేవి, ముంతాజ్, లక్ష్మి, శాంతా, పార్వతి, గంగంపల్లి సుబహాన్, శ్రీకాంత్, రోహిత్, రుద్ర, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తి మండల సమావేశం




గుత్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 17: గుత్తి మండలం బుధవారం ఎంపి డిఓ కార్యాలయం నందు సాధార ణ సర్వ సభ్య సమావేశం ఎంపీడీ వఓ ప్రభాకర్ నాయక ఆధ్వర్యం లో ఎంపీపీ విశాలాక్షి అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావే శానికి జెడ్పీటీసీ ఎంపీటీసీలు సర్పంచు లు హాజరయ్యారు.అనంతరం స ర్పంచులు ఎంపీటీసీలు తమ ఊ ర్లలో నెల కొన్న సమస్యలు తాగు నీటి రోడ్డు విద్యుత్ స్తంభాలు స మస్యలు అధికారుల దృష్టికి తీ సుకొచ్చారు వాటిని పరి ష్కరిం చేందుకు కృషి చేస్తామని తెలిపా రు.ఈ కార్యక్రమానికి ఆయా శాఖ అధికారులు ఎంపీటీసీ,జడ్పిటిసి సర్పంచులు పాల్గొన్నారు.

# గోరంట్లలో రణభేరి ర్యాలీ



గోరంట్ల, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 17: రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ ఉపాధ్యాయులకు, సంబంధించిన విద్యారంగ సమస్యలు మరియు ఆర్థిక సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్న డిమాండ్లతో రాష్ట్రవ్యాప్తంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 15 వ తేదీ నుండి 19 తేది వరకు నిర్వహించే రణభేరిని కార్యక్రమం నిర్వహిస్తున్నారు,బుధవారం రణభేరి లో భాగంగా గోరంట్ల పట్టణం లో ఆర్థిక, విద్యారంగ సమస్యలపై జిల్లా అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన రణభేరి కార్యక్రమం లో యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె సురేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి పి.లక్ష్మి రాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుధాకర్ , జిల్లా కార్యదర్శి కిష్టప్ప గోరంట్ల మండల అధ్యక్షులు మురళి పాల్గొని రణభేరి ని మ్రోగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు,ఈ సందర్భంగా రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్ బాబు రాష్ట్ర కార్యదర్శులు లక్ష్మి రాజా, శెట్టిపి జయచంద్ర రెడ్డి లు మాట్లాడతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నప్పటికీ ఒక్క డి.ఏ. కూడా ఇవ్వకపోగా వేలకోట్ల ఆర్థిక బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో తెలియని పరిస్థితి ఉద్యోగ ఉపాధ్యాయుల్లో ఏర్పడిందని, కాబట్టి వెంటనే 12 వ పి ఆర్ సి ని నియమించి 30 శాతం ఐ ఆర్ ప్రకటించాలని వారు కోరారు,ఇక విద్యాశాఖలో నిరంతరం "ఆన్లైన్ – అప్లోడింగ్" అంటూ బోధనేతర కార్యక్రమాలతో ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తున్నారని వారు విమర్శించారు. ఎఫ్ ఏ ఐ పరీక్షల మూల్యంకనాన్ని ఉపాధ్యాయులకే పరీక్షగా మార్చేశారని విమర్శించారు. పాత పద్ధతిలోనే పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. పై సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిస్కరించకపోతే ఈ నెల 25 వ తేదీన గుంటూరులో మహా ధర్నా ఉంటుందని నాయకులు తెలియచేసారు. కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం . సుధాకర్ యూటీఎఫ్ గోరంట్ల మండల గౌరవాధ్యక్షులు కృష్ణమూర్తి, అధ్యక్షులు మురళి, జిల్లా కార్యదర్శి కిష్టప్ప, జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్లు చాంద్ బాషా, నాగేష్, రామకృష్ణ, శ్రీధర్ రావు, క్రిష్టప్ప, ఆంజనేయులు, వెంకటేష్, నాగేష్, విజయ్, కేశప్ప, అయ్యప్ప నాయక్, మునెప్ప, వేణు, మౌళి, నరసింహులు, మోహనబాబు, వెంకటేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ అర్బన్ హెల్త్ కేంద్రంలో వైద్య సేవలు భేష్..!

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ.బి.దేవి



గుంతకల్– సూర్య వాస్తవం, సెప్టెంబర్ 17: గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో మహిళలకు సంపూర్ణ వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో బుధవారం ప్రారంభమైన స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా విజయవంతం అయిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఈ.బి .దేవి పేర్కొన్నారు. బుధవారం గుంతకల్ పట్టణంలోనే భాగ్యనగర్ అర్బన్ హెల్త్ కేంద్రంలో జరిగిన స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ఆకస్మికంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఈ.బి .దేవి సందర్శించారు. అక్కడ అందుతున్న వైద్య సేవలను ఆమె స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భాగ్యనగర్ అర్బన్ హెల్త్ కేంద్రంలో స్థానిక వైద్యులు, వైద్య సిబ్బంది చక్కగా వైద్య సేవలు అందిస్తున్నారని ఆమె ప్రశంసించారు. అనంతరం స్థానిక పిపి యూనిట్ వైద్యులు డాక్టర్ గంగాధర్, డాక్టర్ అరుణ, డాక్టర్ హరిత, వైద్య సిబ్బంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి, వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఈ. బి . దేవి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో అక్టోబర్ రెండో తేదీ వరకు జిల్లాలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అందువల్ల ఈ అవకాశాన్ని జిల్లా మహిళలు సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు, కౌన్సిలర్ విద్యా రాణి, టిడిపి నాయకులు శ్రీనివాసులు, జిల్లా వైద్య శాఖ ప్రోగ్రాం అధికారి డాక్టర్ యుగంధర్, హెల్త్ ఎడ్యుకేటర్ వేణుగోపాల్, సూపర్వైజర్ పద్మలత, హెల్త్ అసిస్టెంట్ ఆర్ .పద్మలత, హెల్త్ కార్యదర్శులు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా విశ్వకర్మ జయంతి



పుట్టపర్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 17: కులవృత్తి గొప్ప దనాన్ని, వైభవాన్ని, ప్రభావాన్ని, జీవనాధారాన్ని పెంపొం దించడమే.. సాంకేతికతను మూల పురుషుడు విరాట్ విశ్వకర్మ జయంతి ప్రధాన ఉద్దేశ్యం అని.. జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు, బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో.. జిల్లా బీసీ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో, జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధ్యక్షతన విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి, ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ.. ప్రపంచ తొలి వాస్తు శిల్పి, సృష్టికర్తగా.. ప్రవచనకారులు దేవశిల్పి విశ్వకర్మను ప్రస్తావించడం.. సామంజసమైనదన్నారు. పురాణ సాహిత్యంలో దేవతల శిల్పాచార్యుడు అష్టవసువులలోని ప్రభాసుడు. యోగశిద్ధి దంపతుల కుమారుడైన విశ్వకర్మ.. స్వర్గ, నరక, వైకుంఠ, అమరావతి, ద్వారక, లంకా పట్టణం వంటి నగరాలను దేవతలకు వజ్రాయుధము వంటి ఆయుధాలను నిర్మించినట్లు ప్రస్తావించడం జరిగిందన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు.. ప్రపంచపు తొలి వాస్తుశిల్పిగా, సృష్టి కర్తగా పేరు గాంచిన విశ్వకర్మ భగవానుని జన్మదినాన్ని ప్రతి ఏడాది సెప్టెంబర్ 17న "విశ్వకర్మ జయంతి" గా జరుపుకోవడం జరుగుతోందన్నారు. విశ్వకర్మ పూజ రోజు హిందువులలో గొప్ప మతపరమైన ప్రాముఖ్యతను కలిగి ఉందన్నారు. భగవంతుడు శివుని త్రిశూలం, ఇంద్రుని వజ్రాయుధం మరియు విష్ణువు యొక్క సుదర్శన చక్రంతో సహా దేవతలకు అనేక అద్భుతమైన ఆయుధాలకు సృష్టికర్త అని అనేక గ్రంధాల్లో విశ్వకర్మ ప్రాశస్త్యాన్ని ప్రస్తావించడం జరిగిందన్నారు.విశ్వబ్రాహ్మణ అని కూడా పిలువబడే విశ్వకర్మ సంఘం భారతదేశంలోని ఒక గొప్ప సామాజిక సమూహంగా.. అందులో ఉప సమూహాలైన – కమ్మరి, వడ్రంగి, కాంస్య కమ్మరులు, శిల్పులు మరియు స్వర్ణకారులు మొదలైన కులవృత్తుల వారందనినీ విశ్వకర్మ వారసులుగా ప్రస్తావిస్తూ.. వారి కుటుంబాలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేసే క్రమంలోకేంద్ర ప్రభుత్వం విశ్వకర్మ యోజన పథకం ద్వారా.. లక్ష రూపాయల రుణాన్ని అందించడంజరుగుతోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ.. సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజలకు సూచించారు, ఈ కార్యక్రమంలో ముందుగా శ్రీ వీరాట్ విశ్వకర్మ చిత్రపటానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అతిధులతో కలిసి.. పూలమాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి ఎస్ డి సి రామ సుబ్బయ్య బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజేంద్ర కుమార్ రెడ్డి జిఎండిఏసి నాగరాజు డి ఎస్ డి ఓ ఉదయభాస్కర్ మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## ఎంపీడీవో నరేంద్ర సేవలు అభినందనీయం





గోరంట్ల, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 17: గోరంట్ల మండల ఎంపీడీవో నరేంద్ర కుమార్ డి ఎల్ డి ఓ గా డోన్ కు పదోన్నతి పై బదిలీపై వెళ్తున్నారు, ఈ సందర్భంగా బుధవారం గోరంట్ల పట్టణం లోని ఎంపీడీవో కార్యాలయంలో నరేంద్ర కుమార్ కు ఆత్మీయ సన్మాన సభను తహసిల్దార్ మారుతి అధ్యక్షతన ఏర్పాటు చేశారు, ఈ తహసిల్దార్ మారుతి మాట్లాడుతూ, శ్రీ సత్య సాయి జిల్లాలో పెద్ద మండలమైన గోరంట్ల ఎంపీడీవో నరేంద్ర కుమార్ ఆదర్శ వంతంగా సేవలు అందించారని, ప్రతి ఒక్క అధికారితో సమన్వయం చేసుకుంటూ, ప్రజల సమస్యలు వింటూ, వాటికి వీలైనంత త్వరలో పరిష్కారం చూపేవారని, ప్రతి ఒక్క రాజకీయ నాయకుడితో సోదర భావంతో మెలిగేవారని, ఇలాంటి అధికారికి పదోన్నతి రావడం ఎంతో సంతోషించదగ్గ విషయం అన్నారు, బదిలీపై గోరంట్ల నుండి వేరే ప్రాంతానికి వెళ్తుండడం మాకు కొంత బాధగానే ఉందని, అయితే భవిష్యత్తులో ఎంపీడీవో నరేంద్ర మరిన్ని ఉన్నత పదవులు అలకరించాలని, జిల్లా అధికారిగా రావాలన్నారు,వక్తలు మాట్లాడుతూ... మండల అభివృద్ధి అధికారిగా పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలోనూ, అభివృద్ధి పనులు పూర్తి చేయడం లోనూ సమర్థ వంతంగా అందించారని కొనియాడారు, ఎంపీడీఓ నరేంద్ర మాట్లాడుతూ... గోరంట్ల మండలంలో అధికారులు,అన్ని రాజకీయ పార్టీల నాయకులు, మీడియా ప్రతినిధుల సహకారం మరువ లేనిదన్నారు, ఏ అధికారి కానీ విధులు నిర్వహించడం లో రాజీ పడకూడదని, ప్రజలకు సేవచేయడం తోనే సార్థకత ఉంటుందన్నారు, అనంతరం మండలం లోని అన్ని శాఖల అధికారులు, కూటమి నాయకులు, వైసీపీ,కాంగ్రెస్ పార్టీల నాయకులు, స్నేహితులు ఘనంగా పూల మాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, హస్తకళల డైరెక్టర్ సోమశేఖర్, బీజేపీ మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ,జనసేన సంతోష్ కుమార్, ఎంపీపీ ప్రమీల మూర్తి, వైస్ ఎంపీపీ రామలక్ష్మి సత్య నారాయణ, తహసీల్దార్ మారుతి, సీఐ బోయ శేఖర్, మండల టీడీపీ నాయకులు నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్, ఉత్తమ రెడ్డి, నరేష్ కుమార్, నిడిమామిడి, సహకార సంఘం చైర్ పర్సన్ చందమూరి గోపాల్ రెడ్డి, బెల్లాల చెరువు చంద్ర, రవిమోహన్,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్, డైరెక్టర్ దేవాంగం శ్రీనివాసులు,అర్డబ్ల్యూయస్ మోహన్ బాబు, కురుబ మహేంద్ర, మామిడి కాయల హరి ప్రసాద్, రోహిత్,సుబహాన్, కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గం ఇంచార్జి పాల సముద్రం నరసింహులు,సర్పంచులు శ్రీరాములు,ఆంజనేయులు,అశ్వర్థ రెడ్డి, లక్ష్మీ నర్సు, లక్ష్మీపతి, విఆర్వోలు,గ్రామ పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ ఉద్యోగులు,మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 2016 వికలాంగుల చట్టం పుస్తకావిష్కరణ





పామిడి, సూర్యవాస్తవం, సెప్టెంబర్ 17: ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి, ఉమ్మడి అనంతపురం జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో 2016 వికలాంగుల హక్కుల చట్టం తెలుగు అనువాదం పుస్తకాన్ని అనంతపురం జిల్లా పామిడి మం డలం తహసిల్దార్ షర్మిలచేత పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది. పోలీస్ స్టేషన్లో సిఐ యుగంధర్ చేత పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ పుస్తకం ఆవిష్కరించడం యొక్క ముఖ్య ఉద్దేశం విక లాంగుల పట్ల చాలాచోట్ల అనేక దాడులు, దౌర్జన్యాలు మహిళా వికలాంగుల పట్ల అత్యాచారాలు వంటివి ఎక్కువ జరుగుతూ ఉం డడం పట్ల వికలాంగుల హక్కుల చట్టం 2016 సెక్షన్ 92 ప్రకా రం వెంటనే ఎఫ్ఐఆర్ కట్టి కేసు నమోదు చేసే విధంగా చట్టంలో రూపొందించబడింది. ఈవిషయమై సిఐతో మాట్లాడి వికలాంగు లకు ఎటువంటి అన్యాయం జరిగిన సానుకూలంగా స్పందిం చాలని అసోసియేషన్ తరపున కోరడం జరిగింది. స్పందించిన సిఐ మీరు ఎప్పుడన్నా ఫోన్ చేయండి మీకు అందుబాటులో ఉండి మీకు సత్వర న్యాయ పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సాకె ఆంజనేయులు, మహిళ ధ్యక్షురాలు వడ్డే లక్ష్మి దేవి, మిమిక్రీ కళాకారుడు లింగమూర్తి, మైనార్టీ నాయకుడు రసూల్ వికలాంగుల సహాయకుడు సుధాకర్ తో పాటు పామిడి మండల అధ్యక్షుడు కేశవాచారి, ఉపాధ్యక్షుడు సర్వేశ్ ఇతర కమిటీ మెంబర్లు శివన్న, నరసింహులు, ప్రకాష్, నాగభూషణ తదితర దివ్యాంగులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు




పుట్టపర్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 17: జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణంలో బుధవారం జిల్లా ఎస్పీ ఎస్ సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు విశ్వకర్మ జయంతి వేడు కలు నిర్వహించారు. ఏఆర్ డిఎస్పి శ్రీనివాసులు ఇతర పోలీసు అధికారులతో కలిసి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏఆర్ డిఎస్పి మాట్లాడుతూ..విశ్వకర్మ జయంతిని ఒక పండు గగా దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలోని ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపు. కుంటారని,విశ్వకర్మ భగవానుడు కేవలం దేవతల శిల్పి మాత్రమే కాదు కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి ఆదర్శమన్నారు, ఈ కార్యక్రమంలో, ఏవో సుజాత, సూపర్డెంట్ సరస్వతి, ఆర్ ఐ లు వలి, మహేష్, ఆర్ ఎస్ ఐ లు వీరన్న వెంకటేశ్వర్లు, ప్రదీప్ సింగ్, ప్రసాద్, ఏఎస్ఐ శ్రీరాములు, షౌకత్ వలి,డిపిఓ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# సాంఘిక సమానత్వం ఆత్మగౌరవం

◆ **డా. ముచ్చుకోట సురేష్ బాబు**

అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 17: ఆధిపత్యం, అణచివేత పునాదులుగా లేచిన మతం ఒక వైపు, సమన్యాయం,సమధర్మం ఊపిరిగా పుట్టిన చైతన్యం మరో వైపు.ఈ రెండింటి మధ్య యుద్ధం అనివార్యం ప్రతి తరంలో కాదు, ప్రతిక్షణంలో ఉంటుంది. పెరియార్ ఈరోడ్ వేంకట రామస్వామి ఈరోడ్‌లో 1879 సెప్టెంబర్ 17న జన్మించాడు. ఈయన పెరియార్‌గా, తంద్దై పెరియార్‌గా, రామస్వామిగా, ఇ.వి.ఆర్.గా కూడా సుప్రసిద్ధులు. నాస్తికవాది, సంఘ సంస్కర్త. తమిళనాడు ఆత్మగౌరవ ఉద్యమం, ద్రవిడ ఉద్యమ నిర్మాత. దక్షిణ భారతీయులు రాక్షసులుగా, వానరులుగా చిత్రీకరించిందంటూ రామాయణాన్ని, రాముడిని ఆయన తీవ్రంగా విమర్శించారు. 1904లో ఆయన కాశీ లోని విశ్వనాథుడి దర్శనార్థం వెళ్ళినప్పుడు అక్కడ జరిగిన అవమానం తో ఆయన నాస్తికుడిగా మారాడని చెప్తారు. హేతువాదిగా మారి హిందూ మతాన్ని అందులో కులవ్యవస్థను అసహ్యించుకున్నారు. మరీ ముఖ్యంగా బ్రాహ్మణ వర్గాన్ని ద్వేషించాడు. 1919 నుండి 1925 వరకు కాంగ్రెస్ పార్టీ నుంచి దేశ స్వాతంత్ర్యం కొరకు పోరాడాడు. తదనంతర కాలంలో ఆయన, ఇతని అనుచరులు దేశ స్వాతంత్ర్యం కన్నా సాంఘిక సమానత్వం కొరకు ఎక్కువగా పోరాడారు. అన్ని కులముల వారికి సమానంగా దేవాలయం ప్రవేశార్హత ఉండాలని వాదించారు. 1937 వ సంవత్సరంలో రాజాజీ నేతృత్వంలోని మద్రాస్ ప్రెసిడెన్సీ కాంగ్రెస్ ప్రభుత్వం హిందీ భాషను మద్రాసు రాష్ట్ర పాఠశాలల్లో ప్రవేశ పెట్టినప్పుడు పెరియార్ తన జస్టిస్ పార్టీ ఆధ్వర్యంలో హిందీ వ్యతిరేకోద్యమం పెద్దయెత్తున చేపట్టి చివరికి హిందీ బోధనను విరమింపజేశాడు. పార్లమెంటరీ రాజకీయాల మీద విశ్వాసం కోల్పోయి జస్టిస్ పార్టీని ద్రావిడర్ కళగం అనే సామాజికోద్యమ సంస్థగా మార్చాడు. రాజకీయాల వైపు మొగ్గు చూపిన కొందరు అనుచరులు ఆయన నుండి విడిపోయి అన్నాదురై నాయకత్వంలో ద్రవిడ మున్నేట్ర కళగం అనే పేరుతో కొత్త పార్టీ ప్రారంభించారు. ఆ తదుపరి 1969లో అన్నాదురై మరణం తర్వాత కరుణానిధి నాయకత్వంతో విభేదించిన యమ్.జి.రామచం



ద్రన్ డి.యమ్.కె. నుండి విడిపోయి అఖిల భారత అన్నా ద్రవిడ మున్నేట్ర కళగం అనే పేరుతో మరో పార్టీ స్థాపించారు. ఈ రెండు పార్టీలు అప్పటి నుంచి నేటి వరకు తమిళనాడు రాజకీయాలను శాసిస్తున్నాయి. ఆత్మగౌరవం, సంఘ సంస్కరణ, కుల వ్యవస్థను అంతం చేయడం, సమాన హక్కులు, సోదరభావ సమాజాన్ని స్థాపించాలనే పెరియార్ యొక్క దృక్పథం తత్వశాస్త్రం యొక్క ప్రచారం అర్థాన్ని విడదీయవచ్చు, సమాజంలో అసమానతలకు దేవుడిపై ఉన్న విశ్వాసమే ఏకైక కారణం. తమిళనాడు రాజకీయాలు, సాంస్కృతిక జీవితంపై పెరియార్ ప్రభావం ఎంత ఉంటుందో చెప్పలేం. కమ్యూనిస్టు నుంచి దళిత ఉద్యమం వరకు తమిళనాడులోని జాతీయవాదుల నుంచి హేతువాదుల వరకు అన్ని భావజాలానికి సంబంధించిన వారు ఆయనను గౌరవిస్తారు. తమ ప్రసంగాలలో ఆయన మాటలను కోట్ చేస్తారు. ఆయన నుంచి స్ఫూర్తిని పొందుతారు. ఆయన 1919లో గాంధేయవాదిగా, కాంగ్రెస్ కార్యకర్తగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. మద్యపాన నిషేధం, అంటరానితనం నిర్మూలన లాంటి గాంధీ విధానాల పట్ల ఆకర్షితులయ్యారు. తన భార్య నాగమ్మాయ్, సోదరి బాలాంబాల్ కూడా రాజకీయాల్లో పాల్గొనేలా ప్రోత్సహించారు. వారిద్దరూ కల్లు దుకాణాలకు వ్యతిరేకంగా ముందుండి పోరాటం చేశారు. కల్లు-వ్యతిరేక ఉద్యమంలో భాగంగా ఆయన తన సొంత కొబ్బరి తోటలు నాశనం చేశారు. పెరియార్ రామస్వామి నాయకర్ ద్రవిడనాట నాస్తిక, ఆత్మగౌరవ, స్త్రీ హక్కుల కోసం పోరాటాన్ని నడిపించినవాడు. తమిళ భూమి మీద నిలబడి "తమిళ భాష ఒక ఆటవిక భాష" అని అనగలిగే, ఎందుకు అనాల్సి వచ్చిందో చెప్పిన ధైర్యం పెరియార్ ది. ఇప్పటికీ చాలా మందికి పెరియార్ అనగానే నాస్తిక ఉద్యమం మాత్రమే గుర్తుకు వస్తుంది. కానీ ఆయన ఆలోచనలు అనంతమైన పీడనకు వ్యతిరేకంగా ఉండేది. 'ఎందుకు?' అని ప్రశ్నించడం మొదలు పెట్టినవాడు ఎంత సామాజిక మార్పు తీసుకురాగలడో నిరూపించి చూపించిన రామస్వామి నాయకర్ జీవితం గురించి తెలుసుకోవాల్సింది చాలా ఉన్నాయి. ఆయన కేవలం "దేవుడు లేడు" అనే మాట దగ్గరే ఆగిపోలేదు. నిజానికి నాస్తికత్వం అనేది రామస్వామి చెప్పిన వాటిల్లో ఒకటి మాత్రమే. తమిళ, ఇంగ్లీష్ లో పెరియార్ జీవితం మీద, ఆయన ఆలోచనల మీద పుస్తకాలు వచ్చినా అవి మిగతా ప్రాంతీయ భాషల్లోకి పెద్దగా అందుబాటులోకి రాలేదు. అందుకే ఆయన సమగ్ర జీవితం మీదా, ఆయన పూర్తిస్థాయి ఆలోచనల మీదా ఇప్పటికీ చాలా అపోహలున్నాయి. వివక్షకు వ్యతిరేకంగా, విలువల పేరుతో బానిసత్వాన్ని సమర్థించే పోకడలకు ఎదురు నిలవడం అంటే జీవితాన్ని ఉద్యమం చేసుకోవడం. ఆ ఉద్యమాన్ని రాబోయే తరాలకు అందించడం. . దేశదేశాల్లో ఇప్పటికీ ఆయన ప్రభావం ఉన్న మనుషులు లక్షల సంఖ్యలో పెరుగుతున్నారు. స్త్రీల హక్కులలో, వాళ్ళ అభివృద్ధి, అంగీకరించే దిశలో మార్పు జరుగుతూ వస్తోంది. ఈ విషయాన్ని తెలుసుకోవడానికి, పెరియార్ ని, ఆయన ఆలోచనా విధానాన్ని ఇప్పటి తరం అధ్యయనం చేయాలి. వైకోమ్ పోరాటం, ఆత్మగౌరవ సంస్థ ప్రారంభం, ఆత్మ గౌరవం వివాహాలు, తమిళ భాషలో అక్షరాల మీద చేసిన రీసెర్చ్ లాంటి అంశాలతో పాటు అత్యంత వివాదాస్పదం అయిన ఆయన లేటు వయసు వివాహం, స్త్రీల హక్కులు, సామాజిక న్యాయం గురించి ఆయన ఆలోచనలు ఎలా ఉండేవో ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.

## శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ విద్యార్థుల ఓరియంటేషన్ కార్యక్రమం

అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 17: అన్నమయ్య జిల్లా రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం నాడు మొదటి సంవత్సరం ఎంబీఏ విద్యార్థుల కోసం 'ఓరియంటేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా రాయచోటి పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త, కన్యకా పరమేశ్వరి దేవాలయ చైర్మన్ శ్రీ పబ్బిశెట్టి సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో యువజన శాతం అత్యధికమని, క్రమశిక్షణతో పాటు అంకితభావంతో ముందుకు సాగితే లక్ష్యాలను చేరుకోవచ్చని పేర్కొన్నారు. తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా ఉన్నత స్థానాలకు చేరి, మేనేజ్మెంట్ రంగంలో లభ్యమయ్యే అధిక వేతన ఉద్యోగాలను వినియోగించుకోవాలని సూచించారు. డిజిటల్ రంగం కీలకపాత్ర పోషిస్తోందని, ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని ఉపయోగించి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. కమ్యూనికేషన్ నైపుణ్యాలు, పోటీ తత్వాన్ని ఎదుర్కోవడం, సీనియర్ల అనుభవాన్ని నేర్చుకోవడం ద్వారా విజయం సాధించవచ్చని వివరించారు. శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ హీరా








రాజ్‌పుత్ మాట్లాడుతూ విద్యార్థుల 100 శాతం ఉద్యోగ అవకాశాల కోసం కావలసిన మౌలిక వసతులు కళాశాలలో కల్పించామని, సెమినార్లు, వెబినార్లు, కమ్యూనికేషన్ స్కిల్స్ శిక్షణల ద్వారా పరిశ్రమలకు తగిన విధంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మేనేజ్మెంట్ రంగం ఉత్పాదకత పెంపుదలలో కీలకమని, భారత్ పెట్టుబడుల స్వర్గధామంగా మారిందని, ఈ-కామర్స్, అకౌంటెన్సీ, బ్యాంకింగ్, మార్కెటింగ్ రంగాలలో విస్తృత అవకాశాలు ఉన్నాయని వివరించారు. మేనేజ్మెంట్ విభాగాధిపతి డాక్టర్ ఇంతియాజ్ మాట్లాడుతూ కళాశాలలో డిజిటల్ లైబ్రరీతో పాటు అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని, కమ్యూనికేషన్, అర్థమెటిక్, రీజనింగ్ అంశాలపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం అతిథిని సన్మానించి జ్ఞాపికను బహుకరించింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ. బాలాజీ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి. వెంకటరమణ, రోటరీ క్లబ్ సభ్యుడు అష్రఫ్, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విశ్వకర్మను ఆదర్శంగా తీసుకోవాలి: డీఆర్‌వో మధుసూదన్ రావు

అన్నమయ్య బ్యూరో, సూర్యవాస్తవం సెప్టెంబర్ 17: రకరకాల వృత్తులకు ఆద్యుడైన దైవిక వాస్తుశిల్పి విశ్వకర్మను ఆదర్శంగా తీసుకుని చేతి, కుల వృత్తుల వారు తమలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని డిఆర్ఓ మధుసూదన్ రావు తెలిపారు. బుధవారం రాయచోటి కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దైవిక వాస్తుశిల్పి విశ్వకర్మ జయంతిని నిర్వహించారు. ఈ వేడుకలకు డిఆర్ఓ మధుసూదన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ... విశ్వకర్మ ప్రోగ్రాంను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము స్టేట్ ప్రోగ్రామ్ గా ప్రతి ఒక్క జిల్లాలో ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. హిందూ పురాణాల ప్రకారం విశ్వకర్మ స్వయంభుగా, ప్రపంచ సృష్టికర్తగా పరిగణించబడ్డాడని చెప్పారు. కృష్ణుడు పరిపాలించిన





పవిత్రమైన ద్వారక నగరాన్ని, పాండవుల కోసం ఇంద్రప్రస్థ రాజభవనాన్ని నిర్మించడంతోపాటు దేవతలకు అనేక అద్భుతమైన ఆయుధాలను తయారుచేశాడని ప్రతీతి. విశ్వకర్మను దివ్య వడ్రంగి అని కూడా భావిస్తుంటారన్నారు. కర్మాగారాలు, పారిశ్రామిక ప్రాంతాలలో ఇంజనీరింగ్, ఆర్కిటెక్చరల్ వాళ్ళు మాత్రమే కాకుండా వడ్రంగులు, చేతివృత్తుల వారు, హస్తకళాకారులు, మెకానిక్స్, స్మిత్‌లు, వెల్డర్లు, పారిశ్రామిక కార్మికులు, ఫ్యాక్టరీ కార్మికులు మొదలైన వారు ఆయనను భగవంతుడిగా భావిస్తుంటారని, కార్మికులు విశ్వకర్మను కొలిచి తమ పరికరాలను, పనిముట్లను పూజిస్తారని, అలాగే రైతులు తమ నాగళ్ళు, ఇతర వ్యవసాయ పనిముట్లను పూజిస్తారని డిఆర్ఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి సురేష్ , కలెక్టరేట్ ఏవో నాగభూషణం, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ లు, సిబ్బంది వివిధ చేతి కుల వృత్తుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలి : జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

చిలమత్తూరు (పుట్టపర్తి) సూర్య వాస్తవం, సెప్టెంబర్ 17 : ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని తల్లిదండ్రులు, గురువులు గర్వపడేలా ఎదగాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ విద్యార్థులకు ఉద్బోధించారు, బుధవారం చిలమత్తూరు మండలం టేకులోడు గ్రామంలోని మహాత్మా జ్యోతిబాపూలే ఏపీ రెసిడెన్షియల్ కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు, ఈ సందర్భంగా కళాశాలలో తరగతి గదులను, త్రాగునీటి సౌకర్యం, స్నానపు గదులు, మరుగుదొడ్లను, వంటశాలను, వండిన ఆహార పదార్థాలను, విద్యార్థుల భోజనపు గదిని, పాఠశాల ఆవరణము మరియు మైదానాలను కలియతిరిగి పాఠశాలలో గల సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని విద్యా బోధనపై విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యాబోధన, ఇతర సౌకర్యాలు బాగానే ఉన్నట్లు విద్యార్థులు కలెక్టరుకు తెలిపారు. కళాశాలలో





ఏయే తరగతులు ఉన్నాయి, విద్యార్థులు,ఉపాధ్యాయులు ఎంతమంది ఉన్నారని ప్రిన్సిపల్ ను ప్రశ్నించగా... సదరు పాఠశాలలో ఐదు నుంచి ఇంటర్మీడియట్ ద్వితీయ శ్రేణి వరకు ఉందని, 1100 మంది విద్యార్థులు ఉన్నారని, దాదాపు 35 మంది ఉపాధ్యాయులు ఉన్నట్లు ప్రిన్సిపల్ వివరించారు. సదరు కళాశాల స్వచ్ఛ ఆంధ్రకు నామినేట్ చేయబడిందని... పారిశుద్ధ్యాన్ని పక్కాగా అమలు పరచాలని... కళాశాల తరగతి గదులు, ఆవరణ, వంట గదులు, బాత్రూములు, టాయిలెట్లు, కళాశాల పరిసరాలన్నింటి లో మరింత మెరుగైన పారిశుద్ధ్యాన్ని అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శోభారాణి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యానికి తొలి ప్రాధాన్యం

• అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ





అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 17: సృష్టికి మూలమైన స్త్రీ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం సుభిక్షంగా ఉంటుందని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వ సహకారంతో కూటమి ప్రభుత్వం స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ఆయన పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రిలోని సర్జికల్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం ఏర్పాటు చేసిన స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ పథకం ప్రారంభోత్సవానికి ఎంపీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జల హేమలత, అనంత మిల్క్ బ్యాంక్ డైటీషన్ బోయ సాయిపల్లవి, ఫ్యామిలీ కౌన్సిలర్ డా.రాధ, మిల్క్ బ్యాంక్ స్టాఫ్ నర్స్ సుకన్య, రమాదేవి, నోడల్ ఆఫీసర్ భాస్కర్ రావు, పీడియాట్రిషన్ డాక్టర్ ప్రవీణ్, ల్యాబ్ టెక్నీషియన్ మండోజీ షాహిద్ ఖాన్, సైకియాట్రిక్ డీఈఓ రవితేజ మిల్క్ బ్యాంక్ ఎం.ఎన్.ఓ కృష్ణ ఎంపీకి పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కలసి మహిళల ఆరోగ్యం కోసం నిర్వహిస్తున్న "స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. స్త్రీ ఆరోగ్యంగా ఉండాలని, అప్పుడే కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని, స్త్రీ సమాజంలో ఒక తల్లిగా, చెల్లిగా, కూతురిగా ఎంతో ముఖ్య భూమిక పోషిస్తూ ఉంటారని, అందుకే ఆమె ఆరోగ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి మహిళని ఆరోగ్య పరంగా వైద్య పరీక్షలు చేయాలని, వాటి ఆధారంగా ఏరకమైన వ్యాధులు ఏ ప్రాంతంలో ఎక్కువగా ఉన్నాయో, ఏ వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారో తెలుసుకొని వాటి ఆధారంగా వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పార్లమెంట్ పరిధిలో ఆసుపత్రులకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు కోసం తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకాన్ని ప్రతి మహిళా సద్వినియోగం చేసుకోవాలని ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జల హేమలత అన్నా. జిల్లాలో ఉన్న అన్ని గ్రామీణ, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, కమ్యూనిటీ ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులలో 15 రోజుల పాటు మహిళలకు వైద్య పరీక్షలు, వైద్య సేవలు అందించడం జరుగుతుందని డీ. ఎం.హెచ్.ఓ ఈబీ దేవి తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరిండెంట్, డిసిహెచ్ఎస్, ఐసిడిసి ప్రాజెక్ట్ డైరక్టర్ మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని వైద్య శాఖలో అన్ని విభాగాలలో సమన్వయం చేసుకుంటూ ఆరోగ్య సేవలు అందిస్తూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆరోగ్య అవగాహన కోసం అనంత మిల్క్ బ్యాంక్ ఉద్యోగులు సాయిపల్లవి, సుకన్య, రాధ సహా సిబ్బంది ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను ఎంపీ, అధికారులు సందర్శించి సంతృప్తి తెలిపారు.

## చేయి చేయి కలుపుదాం స్వచ్ఛంధ్రాన్ని నిర్మిద్దాం




గుత్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 17: గుత్తి అర్బన్ - స్వచ్ఛ ఉత్స వం కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ గుత్తి స్వచ్ఛ ఆంధ్రను నిర్మిద్దాం స్వచ్ఛ తా హి సేవా కార్యక్రమాలను ప్ర తి ఇంటి వారు పాటించేలా స్వచ్ఛ ఉత్సవాలు చేపట్టినామని మున్సిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా ఈ ప్రకటన ద్వారా వెల్లడించారు. స్థానిక గుత్తి కోట ఆర్కియాలజీ ఆఫీసు ప్రాంగణము మరియు ఉరుసు ప్రాంగణము యందలి స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు చేపట్టి మున్సి పల్ కమీషనర్ బి.జబ్బార్ మియా,మున్సిపల్ అధికారులు, శానిటేషన్ సెక్రెటరీలు, వర్కర్స్ వారు కూడా సేవా భావంతో చీపురు పట్టి పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొ న్నారు.స్వచ్ఛ ఉత్సవాలు ప్రతి వార్డు పరిధిలో జరుగు తాయి ఈ కార్యక్రమలు సెప్టెంబర్ 17, 2025 నుండి అక్టోబర్ 02, 2025 వరకు జరుగుచున్నాయి.గుత్తి కోట హైస్కూల్ యందు ప్రత్యేక కార్యక్రమంగా విద్యార్థులకు పరిశుభ్రతకు సంబంధించిన సూచనలు, మార్గదర్శాలపై అవగాహన కార్యక్రమం కూడా ఏర్పాటు చేయడం జరిగినది. ప్రభుత్వ హాస్పిటల్ అధికారులు,హెల్త్ సెక్రెటరీలు, ఆశా వర్కర్లు,శానిటేషన్ సెక్రె టరీలు వార్డుల యందు సీజనల్ వ్యాధులపై తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమీషనర్ బి.జబ్బార్ మియా పట్టణ ప్రజలకు పిలుపుగా ప్రతి ఇంటి యందు పరిశుభ్రత మార్గ దర్శకాలు పాటించి ఆరోగ్య ముగా జీవనం సాగించి పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యతగా స్వీకరించి స్వచ్ఛ గుత్తిగా పట్టణాన్ని పరిశుభ్రముగా ఉంచుదామని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్ పెక్టర్ మహబూబ్ భాషా,గుత్తి కోట పరిరక్షణ సమితి విజయ భాస్కర్, మాకం రంగనాథ్, శానిటేషన్ సెక్రెటరీలు, ప్రభుత్వ హాస్పిటల్ మలేరియా సబ్ యూనిట్ అధికారులు,సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది,వర్కర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## డీఎస్సీ నియామకాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్



అనంతపురం కలెక్టరేట్ - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 17 : ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి బుధవారం సాయంత్రం డిఎస్సీ నియామకాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహించారు. అనంతపురం ఆర్.అండ్.బి అతిథి గృహం నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 19వ తేదీన అమరావతిలో మెగా డీఎస్సీ - 2025లో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందించే కార్యక్రమం నిర్వహిస్తుండగా, అందుకు సంబంధించి జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లా నుంచి 45 బస్సులు ఏర్పాటు చేశామని, అందులో అభ్యర్థులు మరియు వారి కుటుంబ సభ్యులు, విద్యా శాఖ అధికారులు మొత్తం 2,100 మంది వరకు అమరావతికి వెళ్లేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లా కేంద్రంలోని పీవీకేకే కళాశాల నుంచి గురువారం ఉదయం అమరావతికి బస్సులు బయలుదేరడం జరుగుతుందని, అక్కడ అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకుని, బ్రేక్ ఫాస్ట్ పూర్తి చేసుకుని బయలుదేరుతారన్నారు. అనంతపురం నుంచి గుత్తి, డోన్, కర్నూలు, దోర్నాల, నరసరావుపేట మీదుగా గురువారం సాయంత్రానికి గుంటూరు చేరుకునేలా ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు చేశామని వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి డిఈఓ ప్రసాద్ బాబు పాల్గొన్నారు.